పల్లెల్లో పట్టణ వైద్య సేవలు

- రేగుపాడులో 5న ఉచిత వైద్య శిబిరం
- సర్పంచ్ సనపల సోమేశ్వరరావు వెల్లడి

విశాలాంధ్ర-పోలాకి : గ్రామీణా ప్రజలకు పట్టణ వైద్య సేవలు కల్పించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. వివరాల్లోకి వెళితే బుధవారం నిర్వ హకులు మాట్లాడుతూ శ్రీకాకుళం నగరంలోని మెట్ట రామన్న సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌వారిచే ఆదివారం రహిమానపురం పంచాయతీలోని రేగుపాడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ సనపల సోమేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించే ఉద్దేశంతో రామన్న హాస్పిటల్ వారు ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మెట్ట అనీల్ కుమార్, ఈఎన్‌టీ, థైరాయిడ్ సర్జన్ డాక్టర్ మెట్ట సురేష్, స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ కె.ఇందిర, డాక్టర్ సనపల సుకన్యలు ఈ వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. అవసరం మేరకు ఉచితంగా కొన్ని టెస్టులు చేసి, ఉచిత మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ అవకాశం పంచాయతీలోని ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలి అని ఆయన ప్రకటనలో కోరారు.

దివాకర్ హత్యతో ఉలిక్కిపడిన 'రెల్లివలస'

విశాలాంధ్ర-నరసన్నపేట: కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు మహానగరంలో బుధవారం జరిగిన హత్యతో నరసన్నపేట మండలం పారసిల్లీ పంచాయతీ రెల్లివలస ఉలిక్కిపడింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బెంగళూరులో గత కొన్ని సంవత్సరాల నుండి కాకినాడకు చెందిన లీల ఉద్యోగం చేస్తూ ఉండేది. ఈమెను బాణాల దివాకర్ ప్రేమించి, పెళ్లి చేసుకుందామని అనుకునే సమయంలో లీల తల్లిదండ్రులు దివాకర్ కులం వేరని వ్యతిరే కించారు. వేరే అబ్బాయితో లీల పెళ్లి జరుగుతుందనే ఉద్దేశంతో ఆమెను కిరాతకంగా దివాకర్ హత్య చేసాడని పోలీసులు వివరించారు. దివాకర్ తల్లిదండ్రులు బాణాల చిన్న బాబు, ముత్యాలమ్మ ప్రస్తుతం విశాఖపట్నంలో జీవిస్తు న్నారు. అలాగే దివాకర్ అన్నయ్య కాళీ ప్రసాద్ హైదరాబాద్లో ఉండగా, రెండవ అన్నయ్య బాలకృష్ణ విశాఖలో నివాసముంటున్నారు.

ఏసీబీ వలలో ఎలక్ట్రికల్ ఏఈ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : ఏసీబీ వలలో శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం రూరల్ ఆపరేషన్ సెక్షన్, ఏపీఈపీడీసీఎల్ ఏఈ జీ. వెంకట రమణ ఏసీబీకి బుధవారం చిక్కారు. ఏసీబీ 14400 కాల్‌కి వచ్చిన ఫిర్యాదుమేరకు బుధవారం సుమారు 12.41 గంటలకు జీ. వెంకట రమణ, ఏఈ, ఏపీఈపీడీసీఎల్, ఏఈ ఆపరేషన్ సెక్షన్ శ్రీకాకుళం రూరల్, శ్రీకాకుళం జిల్లా అను నిందిత అధికారి, ఫిర్యాది అయిన బి. అప్పారావు, కిల్లి పాలెం గ్రామం, శ్రీకాకుళం జిల్లా అను అతని వ్యవసాయ భూమి కి విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు రూ.30వేలు లంచంగా అడిగి తీసుకుంటుండగా శ్రీకాకుళం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-రణస్థలం : మండల కేంద్రంలో, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర సర్పంచుల సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట బానోజీనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో 14 మరియు 15 వ ఆర్థిక సంవత్సరం లో ప్రభుత్వం నుంచి రావలసిన నిధుల గురించి చర్చించాల్సి ఉందని అన్నారు. పంచాయతీ అభివృద్ధికి నిధులు లేకపోవడంతో పంచాయతీలో ఉత్సవ మూర్తు లుగా మిగిలామని, అభివృద్ధి చేయడానికి నిదులు లేవని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మంచినీటి బోరు శంకుస్థాపన

విశాలాంధ్ర-రణస్థలం : మండలం రణస్థలం గ్రామం ఎంతో పెద్ద గ్రామం అయినప్పటికీ ఖర్మ భూమి అయినటువంటి శ్మశాన వాటికలో నీటి సదుపాయం అందుబాటులో లేదని, దీని కొరకు ఎన్నో ఏళ్ల ప్రయత్నం చేశామని, ఇప్పుడు సర్పంచ్ చొరవతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో మంచినీటి బోరు వేయడం జరుగతుందని రాష్ట్ర సర్పంచుల సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట బానోజీనాయుడు అన్నారు. బుధవారం ఆయన మంచినీటి బోరుకు శంకుస్థాపన చేశారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో తన శక్తి మేరకు ప్రజల అవసరాలు తీర్చే విధంగా ప్రయత్నిస్తానని అన్నారు. కార్యక్రమం లో ఎంపీటీసీ మజ్జి వెంకటరమణ, విశ్రాంత ఎంఈవో సూర్య నారాయణ, కెల్ల సత్యం, పోస్ట్ మాన్ క్రిష్ణ, గుడిపాటి రామ పంతులు, వార్డు సభ్యులు కెళం వెంకట రమణ, కెల్ల లక్షుమ్ నాయుడు, కరిమజ్జి గోవింద, లంక రామారావు, రమణ, పెద్ది చిన్నా రావు, అప్పారావు, సీతారామ్, కరిమజ్జి రమణ, పిన్నింటి పైడి తల్లి నాయుడు, రామారావు, నీలకంఠం, రంగ, సత్యా రావు, శ్రీను, అప్పాల నాయుడు, మాజీ ఎంపిటిసి మహంతి జోగి నాయుడు, వాళ్ళ రమణ, సాయి పంతులు, స్కూల్ చైర్మన్ నర్సింగ రావు, కెల్ల మహా లక్ష్మి, చువ్వాడ కృష్ణ రావు, రమణ, గొర్లే గోవింద, గ్రామ పెద్దలు, యూత్ నరసయ్య, సురేశ్, ప్రదీప్, సాయి, దుర్గసి శ్రీను, పిన్నింటి వెంకట రమణ, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భావితరాలకు సమరయోధుల స్ఫూర్తి తెలియాలి : సీబీఐ మాజీ జేడీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : స్వాతంత్ర్య సమరయోధులు స్ఫూర్తి భావితరాలకు తెలియాల్సిన అవసరముందని సిబిఐ మాజీ జేడీ వి.వి. లక్ష్మీనారాయణ అన్నారు. నగరంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న మహాత్మాగాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మృతి వనాన్ని బుధవారం ఆయన సందర్శించారు. తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేశారు. మందిరానికి వచ్చిన లక్ష్మీనారాయణను మందిర కమిటీ ప్రతినిధులు డాక్టర్ జామి భీమశంకర్, కొంక్యాన వేణుగోపాల్, మండవిల్లి ఎస్. ఎస్. గుప్త, మహిబుల్లాఖాన్, గుత్తు చిన్నారావు, తర్లాడ అప్పలనాయుడు, పొన్నాడ రవికుమార్ తదితరులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 105 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించడం, ఎందరో సమరయోధులు, సంఘ సంస్కర్తల విగ్రహాలను మందిరంలో ఏర్పాటుచేసి సమరయోధుల జీవిత విశేషాలను నేటితరానికి తెలియజేయడం ప్రశంసనీయమన్నారు. మందిర కమిటీ ప్రతినిధులకు సహకరించిన కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేషులను ఆయన అభినందించారు. నిత్యం పర్యవేక్షించే కేర్ టేకర్ రాజారావుకు నగదు పారితోషకం జేడీ లక్ష్మీనారాయణ అందజేశారు.

రాక్షస పాలన పోవాలంటే టీడీపీ రావాలి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శిరీషా

విశాలాంధ్ర-మందస : రాష్ట్రంలో రాక్షస వైసీపీ పాలన పోవాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో టీడీపీ అధికారంలోకి రావాలని పలాస నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జీ గౌతు శిరీషా అన్నారు. బుధవారం మండలం అంబుగాం గ్రామంలో ఇదేం ఖర్మం మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలన వలన ప్రజలు విసిగిపోయారని, నిరుద్యోగ సమస్య, నిత్యవసర ధరలు, మద్యపానం, అభివృద్ధి కుంటిపడిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ టీడీపీ అధికారంలోకి రావాలని అన్నారు. అనంతరం ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి దున్న హేమావతి, పురుషోత్తం, లచ్చయ్య, మాజీ ఎంపిటిసి చౌదరి మురళీ, రెళ్ల శ్రీను, తారక్, జీవన్, బి.దుర్యోధన, జె.కె.నాయుడు, లబ్బ రుద్రయ్య, కర్రెయ్య, దాసరి తాతారావు, ఎం.నవీన్‌యాదవ్, ఎస్.వాసు, బి.కృష్ణ, పి.వీరస్వామి, బి.గున్నయ్య, డి.తిరుపతి పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే కెరీర్‌పై దృష్టి సారించాలి : వీసీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ఇంజనీరింగ్ విద్య చాలా కీలకమైందని, విద్యార్థి దశ నుంచే కెరీర్‌పై దృష్టిసారిస్తే అద్భుతాలు సాధించవచ్చని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అన్నారు. వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలల 2022-23 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు బుధవారం ప్రారంభమైన ప్రేరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంజనీరింగ్ కోర్సులో చేరిన లక్ష్యాన్ని మరిచిపోకుండా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవా లన్నారు. వర్సిటీలో వసతులను సద్వినియోగం చేసుకుని ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సీహెచ్ ఏ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సబ్జెక్ట్‌పై పట్టుసాదిస్తూనే ఇంగ్లీష్ మాట్లాడడంలో నైపుణ్యం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్ అసిస్టెంట్ ప్రిన్సిపాల్ బి.శ్రీదర్, డాక్టర్ కె.స్వప్న తదితరులు పాల్గొన్నారు. అనంతం ఏయూ ఆచార్యులు డాక్టర్ బాస్కరరెడ్డి, డాక్టర్ డీఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ కెరీర్ గైడెన్స్‌పై సూచనలు చేశారు. విద్యార్థులకు సబ్జెక్ట్, భాషా పరంగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే విధానాన్ని వివరించారు. ఇంజనీరింగ్ పూర్తయే లోగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో పలు స్వల్పకాలిక కోర్సులను పూర్తిచేస్తే ప్రయోజనం ఉంటుందని చెప్పారు. మరో మూడు రోజుల పాటు ఈ ప్రేరణ కార్యక్రమాలు జరగనున్నాయి.

భూసర్వేలో జాప్యమెందుకు : టెక్కలి సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : గ్రామాల్లో నిర్వహిస్తున్న భూసర్వేలో జాప్యమెందుకు జరుగుతుందని టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి సర్వేయర్లు, వీర్వోలను ప్రశ్నించారు. ఆయన బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన వీఆర్వోలు, సర్వేయర్లుతో సమీక్షసమావేశం నిర్వహించారు. నిర్ణీత సమయంలో భూసర్వే ఎందుకు పూర్తిచేయలేకపోతున్నారని వారిని ప్రశ్నింగా గ్రామాలలో కొంతమంది భూ యజమానులు లేక వలసలు వెళ్ళటం వల్ల జాప్యం జరుగుతుందని వారు సబ్ కలెక్టర్‌కు తెలుపగా వారికి సంబందించిన బంధువులుతో వారికి సమాచారం ఇవ్వాలని అప్పటికి రాకుంటే ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని చెప్పి వారికి తొందరగా పిలిపించి భూసర్వేను పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. ఇకనుంచి ఇలాంటి షాకులు చెప్పకుండా అధికారులు చెప్పిన తేదీలోగా భూ సర్వేను పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి తహసీల్ధార్ జామి ఈశ్వరమ్మ, బి. కిషోర్, జే. చలమయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే పనులు ఏడీఆర్ఎం పరిశీలన

విశాలాంధ్ర-ఆమదాలవలస : శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్ ను వాల్తేర్ రైల్వే ఏడిఆర్ఎం మనోజ్ సాహూ రైల్వే అధికారులతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించారు. రైల్వే అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా మనోజ్ సాహూ, ఏడిఆర్ఎమ్. వాల్తేరు.డివిజన్ పరిధిలోని శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్ పరిసరాల పరిశీలన బుధవారం పరిశీలించారు . ఈ సంద ర్భంగా స్టేషన్ లో నిర్మాణంలో జరుగుతున్న నిర్మాణం పనుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. అలాగే అండర్ టన్నల్ పనులపై ఆరా తీశారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రయా ణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఆయనతోపాటు రైల్వే అధికారులు శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం రవికుమార్ ఇతర శాఖల రైల్వే అధికారులు పాల్గొన్నారు.

వక్ఫ్ స్థలాలు అక్రమిస్తే చర్యలు కఠినం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ముస్లిం మతస్తులకు చెందిన స్థలాల ఆక్రమణ చట్ట రీత్యా నేరమని వక్ఫ్‌బోర్డు సలహాదారు, క్రిష్ణా జిల్లా వై.సి.పి ముస్లిం మైనార్టీ వింగ్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్ అన్నారు. సోమవారం పట్టణంలో ఆయన పర్యటించి పీర్ల పంజా, ఇతర ముస్లిం వక్ఫ్‌బోర్డు పరిధి స్థలాలు పరిశీలించి, ఆక్రమణలు జరిగినట్లు గుర్తించారు. స్థానిక ముస్లిం పెద్ద జోహర్‌ఖాన్ తదితరులతో కలిసి ఆయన పరిశీలించిన అంశాలను ఉన్నతాధికారులకు నివేదించి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేసారు. ముస్లిం మతస్తులు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని జోహర్‌ఖాన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కోరారు. ముస్లిం యువతకు వివిధ అంశాల్లో ప్రాధాన్యత లభించి వారికి ఉపాధి అవకాశాలు కలిగేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానికంగా ముస్లిం గ్రూపులవల్ల వక్ఫ్ ఆస్థులకు ఇబ్బందులు కల్గుతున్నాయని, మతస్తుల సమస్యలు అపరిష్కృతంగా ఉండి పోతున్నాయని, అందరూ ఏకతాటి పైకి రావాలని జోహర్‌ఖాన్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ సుల్తానా, అమీర్ ఆలీ, రెహమాన్, అబ్దులా తదితరులు పాల్గొన్నారు.

వేపాడ చిరంజీవిని గెలిపించండి : ఎంపీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : నియోజకవర్గం శ్రీకాకుళం రూరల్ మండలం మునసబు పేట గురజాడ కళాశాలలో గ్రాడ్యుయేషన్ ఓటర్స్‌ని కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఆయనతో పాటు టీడీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ ఇన్చార్జి మాజీ విప్ కూన రవికుమార్, శ్రీకాకుళం నియోజకవర్గం టీడీపి యువ నాయకులు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గొండు శంకరరావు, గురజాడ కళాశాల అధినేత గొంటిరెడ్డి స్వామి నాయుడు, చౌధరి బాబ్జీ, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

– నియోజకవర్గం శ్రీకాకుళం రూరల్ మండలం చాపురం దరి శ్రీ సాయి డెంటల్ కాలేజ్ లో గ్రాడ్యువేషన్ ఓటర్స్‌నీ కలిశారు. ఈ సమావేశంలో వీరితో పాటు శ్రీకాకుళం నియోజకవర్గం టీడీపి యువ నాయకులు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గొండు శంకర్, టీడీపీ నాయకులు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధ్యక్షునిగా మన్మథరావు

విశాలాంధ్ర- జలుమూరు : వైసీపీ పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధ్యక్షునిగా, జలు మూరు మండలం పాగోడు పంచాయతీ సర్పంచ్ మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు దాము మన్మథరావు ఎమ్మెల్యే నియామకమయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన్ను నియమించారు. శ్రీకాకుళంలో ఆయనకు వరసన్నపేట అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైసీపీ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి సమక్షంలో స్వయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైవీ సుబ్బారెడ్డితోపాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ధర్మాన కృష్ణదాస్, పాలకొండ ఎమ్మెల్యే కళావతి పలువురు జిల్లా నేతలు, జలుమూరు మండల అభిమానులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్‌లు తనను గుర్తించి గౌరవించి బాధ్యతలు అప్పజెప్పినందుకు పార్టీ అభివృద్ధి కృషి చేస్తానని మన్మథరావు తెలిపారు. అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించండి

- పోలింగ్ ప్రక్రియపై పూర్తి స్థాయి శిక్షణ పొందండి
- పోలింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: పట్టభద్ర, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పోలింగ్ / సహాయ పోలింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో పట్టభద్ర, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పై నిర్వహించిన మొదటి విడత శిక్షణా తరగతుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పట్టభద్ర, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి స్థాయి శిక్షణ పొంది సమర్థవంతంగా నిర్వహించా లని పోలింగ్/సహాయ పోలింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధులు సమర్థవంతగా నిర్వహించాలన్నారు. పరీక్షలకు ఎలా సిద్ధం అవుతామో అలానే ఎలక్షన్ సిబ్బంది ఎలక్షన్ నిర్వాహణ పుస్తకాలను క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకోవాలన్నారు. కోడ్ ఆఫ్ కండక్ట్ పాటించాలని, ఎన్నికల విధులను అతిక్రమించవద్దని పోలింగ్ అధికారులకు సిబ్బందికి సూచించారు. విధుల నిర్వాహణలో అనుమానాలు ఉన్నట్లయితే శిక్షణ తరగతులలో అడిగి నివృత్తి చేసుకోవాల్లన్నారు. ఎన్నికలు యొక్క విధి విధానాలు, ఎన్నికల పత్రాలు నిర్వాహణ, బ్యాలెట్ బాక్స్ ఎలా ఓపెన్ చెయ్యాలి, ఎన్నికల అనంతరం ఎలా సీల్ వెయ్యాలి తదితర అంశాల గురించి గార తెహశీల్దార్ సుధాసాగర పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి స్లయిడ్ షో ద్వారా వివరించారు. జిల్లాలో పట్టభద్రలకు సంబంధించి 59 పోలింగ్ కేంద్రాలు, స్థానిక సంస్థల సంబంధించి 04 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇందుకు సంబంధించి పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అనుమానాలు ఉన్న మాస్టర్ ట్రైనర్లచే సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సీరియస్ గా తీసుకొని బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పేపర్, ఇతర పోలింగ్ మెటీరియల్ తో పాటు సదరు పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన పొంది బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శక సూత్రాల అవగాహన చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఎన్నికల అధికారులపై ఎలాంటి ఫిర్యాదు వచ్చిన సంబంధిత అధికారులపై తీవ్ర కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, డి ఆర్ ఓ రాజేశ్వరి, కొవ్వాడ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మురళీకృష్ణ, అధికారులు, పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కర్షక సేవలో కోరమండల్

- బాలికా విద్యను ప్రోత్సహిస్తూ నగదు ప్రోత్సాహకాలు
- దేశం బాగుండాలంటే రైతు బాగుండాలి
- వ్యవసాయశాఖ జేడీ శ్రీధర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : దేశానికి అన్నం పెట్టే రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని వ్యవసాయశాఖ జాయింట్ డైరక్టర్ శ్రీధర్ అన్నారు. నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో బుధవారం కోరమండల్ ఫెర్టిలైజర్స్ ఆధ్వర్యంలో బాలికా విద్యను ప్రోత్సహిస్తూ చదువులో ప్రతిభ కనబరిచిన బాలికలకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా జెడి మాట్లాడుతూ సమాజసేవకు కోరండల్ ఫెర్టిలేజర్స్ ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. ప్రస్తుతం భారతదేశంలో విద్యా ప్రమా ణాలు పెరిగి దేశ, విదేశాల కార్పొరేట్ కంపెనీల సీఈవో ఇండియా నుంచి వెళ్లిన వారేనని గుర్తు చేశారు. త్వరంలో విశాఖపట్నం గొప్ప ఐటీ సీటీగా రూపుదిద్దుకోనుందని, విద్యార్థులకు ఉద్యోగ వకాశాలు పెరుగుతున్నారు. ప్రస్తుతం కార్పొరేట్ సంస్థలు సమాజ సేవలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. కోరమండల్ ఫెర్టిలేజర్స్ జోనల్ మేనేజర్ కీర్తి కష్ణ మాట్లాడుతూ కోరమండల్ రైతులకు 50ఏళ్లుగా అనేక సేవలు అందిస్తోంద న్నారు. రైతులు కుటుంబాలు సామాజికంగా, ఆర్థికంగా బాగుంటేనే సమాజం బాగుంటుంద న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు కుటుంబాల్లోని ఆడబిడ్డల చదువు ప్రోత్సహించడం లో భాగంగా వారికి నగదు ప్రోత్సహకాలు అందజేస్తున్నా మన్నారు. గత 15 ఏళ్లుగా సుమారు 2000 మంది విద్యార్థినీలకు నగదు ప్రోత్సాహాలను అందజేస్తున్నా మని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 50 జిల్లాపరిషత్ పాఠశాలల నుంచి 100 మంది బాలిక లకు ప్రథమ, ద్వితీయ ప్రోత్సాహకాలను అందించా మన్నారు. తొమ్మిదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి పదోతరగతి చదువుతున్న విద్యార్థినిలకు మొదటి బహుమతి రూ.5000, ద్వితీయ బహుమతి 3,500 చొప్పున మొత్తం రూ.4.25 లక్షలు అందించినట్లు వివరించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఉచిత వైద్య పరీక్షలతో పాటు ఉద్దానంలో త్వరలోనే మూడు ఆర్ ఓ ప్లాంట్లను ఏర్పాటుచేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని చెప్పారు. రైతులకు నాణ్యమైన, నమ్మకమైన ఉత్పత్తులు అందించడంలో కోరమండల్ ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. ఈకార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మేనేజర్ రోజారమణి, కిషోర్ వర్మ, చిలుకు కష్ణారావు, కోరమండల్ ఫెర్టిలేజర్స్ సంస్థ ప్రతినిధులు, సిబ్బందితో పాటు విద్యార్థినీలు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఆర్ పెళ్ళికానుక అందజేత

విశాలాంధ్ర-పాతపట్నం : నియోజకవర్గం పరిధిలోని ఎల్.ఎన్.పేట మండలం యాంబారం గ్రామంలో నివాసముంటున్న పల్లి అసిరప్ప కుమారుడు పల్లి చిరంజీవి వివాహానికి రూ.5వేలు నగదును ప్రముఖ సామాజికవేత్త, టీడీపీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు(ఎం.జీ.ఆర్.) తరుపున పెళ్లి కానుకగా ఎంజీఆర్ శ్రేణులు అందజేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా ఎంజీఆర్ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాంబరం సర్పంచ్ వెలమల గోవిందరావు, మాజీ మార్కెట్ చైర్మన్ కాగాన మన్మదరావు, అంపిలి పోలి నాయుడు, ముగాడ భద్రయ్య, పల్లి సూర్య నారాయణ, కుంచాల బాలకృష్ణ,బొమ్మాళి నవీన్, మామిడి రమణ, పడాల చిట్టిబాబు, అప్పలనాయుడు, తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయిలో విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-పలాస : మండలం రామక్రిష్ణాపురం వద్ద గల శ్రీసత్యసాయి విద్యావిహార్‌లో 9వ తరగతి చదుతున్న పట్టాభి సిరి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిందని ట్రస్టు చైర్మన్ మల్లా రామేశ్వరం, ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి తెలిపారు. ఉన్నత పాఠశాల పరిధిలో ఆన్‌లైన్ ద్వారా ఫ్యూచరిస్టిక్ సైన్స్ అంశంపై జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో సిరి మొదటి స్థానంలో ఉత్తీర్ణత పొంది ఫైనల్‌కు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత నెల 28న ప్రశాంతి నిలయంలో నిర్వహించిన ఫైనల్ పోటీల్లో జాతీయ స్థాయిలో తృతీయ స్థానం కైవసం చేసుకుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా సిరికి శ్రీసత్యసాయి డీమ్డ్ యూనివర్శిటీ విశ్రాంతి ఛాన్సలర్ చక్రవర్తి, మేనేజింగ్ ట్రస్టు ఆర్.జె.రత్నకర్‌లు మెమొంటోతో పాటు ప్రశంసపత్రాన్ని అందజేశారు. తాళ్ల శ్రీనివాసరావు, బైరాగి, జామి చిరంజీవి, శ్రీనివాసరావు, డోకి జగదీష్, శరత్‌బాబు, సూర్యప్రకాశ్‌లు హర్షం వ్యక్తం చేశారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సోంపేట : సుమారు 20 ఏళ్ల క్రితం కలిసి 10వ తరగతి చదువుకున్న మిత్రుడు కొద్ది రోజుల క్రితం అనారోగ్యం బారిన పడి తనువు చాలించడంతో ఆ కుటుంబం పరిస్థితి దయనీయంగా మారింది. ఎటువంటి ఆసరా లేక చదువుకుంటున్న పిల్లలతో ఎలా నెట్టుకు వెళ్లాలో తెలియని పరిస్థితుల్లో మృతుని స్నేహితులు ఆ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే సోంపేటలో 1992-93లో పదవ తరగతి చదువుకున్న కొమ్మూరి చంద్రమోహన్ తెనాలిలో ఉంటూ ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న అప్పటి 10వ తరగతి బ్యాచ్ మిత్రులు లక్షా 2వేల రూపాయలను విరాళాలుగా సమకూర్చి తెనాలిలో ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. పిల్లల చదువులకు ఎటువంటి ఆటంకం రానీయకుండా చదివించాలని సూచించారు. సహాయాన్ని తీసుకుని వెళ్లి అందించిన వారిలో ఈపరి రవికుమార్, టంకాల ప్రవీణ్, తూముల మధు, తదితరులు ఉన్నారు.

ప్రతిభా పురస్కారాలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు 10వ తరగతి విద్యార్థినులు కొన్న చాందిని, మామిడి పూజ ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారు. గ్రోమోర్ మురుగప్పన్ సంయుక్తంగా నిర్మించిన గ్రామీణ ప్రాంత ప్రతిభా పురస్కారాలకు టీలలో ఎంపికైన ఇద్దరు విద్యార్థినిలకు సంస్థ యాజమాన్యం శ్రీకాకుళం కోటరాముడు స్టేడియంలో 5000 రూపాయలు 3500 నగదు తో పాటు ధృవపత్రాలు ఇచ్చారు. వీరు ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య, ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, లక్ష్మీకాంతం, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, చంద్రశేఖర్,లక్ష్మి, భవాని, సూర్యకాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, అప్పలరాజు, మార్కండేయులు, కృష్ణవేణిలు అభినందించారు.

అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో యువ టూరిజం క్లబ్ ప్రారంభం

విశాలాంధ్ర-అరసవల్లి : జిల్లాలో వందకుపైగా ఆకర్షణీయ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి పరిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో కృషి చేస్తున్నామని జిల్లా పర్యాటక అధికారి నడిమింటి నారాయణ రావు అన్నారు. పెదపాడు అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో యువ టూరిజం క్లబ్ ను ప్రారంభించారు. జిల్లాలో ఇది మొదటి బాలికల క్లబ్ ఇందుకు సహకరించిన ప్రిన్సిపాల్ యశోద లక్ష్మి ని అభినందిస్తూ, జిల్లా విద్యాశాఖ సహకారం తో మిగతా అన్ని ఉన్నత పాఠశాలలో వీటిని స్థాపించే ప్రయత్నం చేస్తామన్నారు. వావిలపల్లి జగన్నాథ నాయుడు అదనపు కన్వీనర్ ఇంటాక్ వారు మాట్లాడుతూ మన సంస్కృతి వారసత్వ సంపద పరిరక్షించబడాలంటే పర్యాటక ప్రదేశాల అభివృద్ధి చెందాలన్నారు. పర్యాటక శాఖ మరియు భారత జాతీయ కళలు మరియు సంస్కృతి వారసత్వ సంస్థ, ఇంటాక్ న్యూ ఢిల్లీ తరపున శ్రీకాకుళం చాప్టర్ పర్యాటక క్లబ్బులు ఏర్పాటు చేస్తుందని అన్నారు. డాక్టర్ యార్లగడ్డ గీతా శ్రీకాంత్, టూరిజం కౌన్సిల్ మెంబర్ మాట్లాడుతూ యువ క్లబ్బుల నిర్వహణ సిబిఎస్ఈ వారు రూపొందించిన మార్గదర్శకాలను తెలుగులోకి అనువదించి క్లబ్బులకు అందించి శిక్షణ ను ఇస్తామన్నారు. ఎన్.ఉజ్వల్ నెహ్రూ యువ కేంద్ర సమన్వయ అధికారి మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధి విషయంలో యువజన సంఘాలు సహకరిస్తాయన్నారు. తొలుత విద్యాలయ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ క్లబ్ ద్వారా తమ విద్యార్థులకు భవిష్యత్తులో మంచిప్రయోజనం ఉంటుందని ముఖ్యముగా తమ జిల్లా పర్యాటక వైభవాన్ని వారు తెలుసుకొని ప్రచారం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమఓ లో వైస్ ప్రిన్సిపాల్ రమణయ్య ,మృత్యుంజయరావు , స్వీప్ రమణమూర్తి ఇతర అధ్యాపక బృందం మరియు రెండు వందల మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలకు చట్టభద్రత కల్పించాలి

- సీపీఎస్‌ను తక్షణమే రద్దు చేయాలి
- ఏప్రిల్ నుంచి ఉద్యమ కార్యాచరణ
- ఏపీ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలకు చట్టభద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా వారిని సన్నద్ధం చేసేందుకు జిల్లా పర్యటన నిర్వహిస్తున్నామని చెప్పారు. నగరంలోని గ్రాండ్ హెూటల్‌లో బుధవారం సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రతినెలా ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని, ఉద్యోగులకు ప్రతినెలా వేతనం ప్రభుత్వాల దయ కాదని, అది ఉద్యోగి హక్కు అని ఆ దిశగా ఉద్యోగుల్లో చైతన్యం, అవగాహన కల్పించి ఏప్రిల్ నెల నుంచి ఉద్యమ కార్యాచరణ దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేక వారి ఆర్థిక ప్రయోజనాలు ప్రభుత్వం నుంచి త్వరగా విడుదలైతే కుమార్తె వివాహానికి, ఇతర అవసరాలకు వినియోగించు కోవాలని ఆలోచన చేస్తారని, ఆ చెల్లింపులు సైతం వివిధ ఆర్థిక కారణాలతో ప్రభుత్వం జాప్యం చేయడం తగదన్నారు. పీఆర్సీలు, పీఆర్సీ వేతన పెండింగ్ బకాయిలు, డీఏలు, అలవెన్సులు చెల్లించకుండా ఉద్యోగులకు తీవ్ర ఆర్థిక ఇబ్బందు ల్లోకి నెట్టివేస్తున్న తరుణంలో ఉద్యోగుల సమస్య లపై రాష్ట్ర గవర్నర్‌ను కలిసినందుకే సంఘ గుర్తింపును రద్దుచేయడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తిగతంగా నానా రభస చేసిందని సూర్యనారా యణ ఆవేదన వ్యక్తంచేసారు. ఏదిఏమైనప్పటికీ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వంతో పోరాటానికి రాజీపడి వెనకడుగు వేసే ప్రసక్తే లేదని సూర్యనారాయణ స్పష్టంచేసారు. ఉద్యోగు లంతా ఇప్పటికైనా వాస్తవాలు గుర్తించి ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని, ఆత్మపరిశీలన చేసుకోవాలని సూర్యనారాయణ హితవుపలికారు. సీపీఎస్ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలను చెల్లించడంలో ప్రభుత్వం అన్నివిధాలుగా అన్యాయం చేస్తోందని, అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా ఏప్రిల్ నుంచి రాష్ట్ర కమిటీ సూచనలు, సలహాలతో ప్రత్యక్ష పోరాటానికి సన్నద్ధమౌతున్నామని సూర్య నారాయణ తెలిపారు. ప్రతినెలా ఒకటవ తేదీనే జీతాలు చెల్లించాలని, జీపీఎఫ్‌లు, సరెండర్ లీవులు, డీఏలు సకాలంలో ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు చెల్లించాలన్నారు. ఉద్యోగవిర మణ చేసిన నాటికే ఉద్యోగికి చెల్లించాల్సిన అన్ని రాయితీలు చెల్లించాలని కోరారు. వీఆర్ఎలు, వీఆర్వోలకు జీవో నెంబర్ 30 ప్రాప్తికి పదోన్నతి కల్పించాలని తదితర డిమాండ్లతో భవిష్య ఉద్యమ కార్యాచరణతో ప్రభుత్వంతో పోరాటానికి సన్నద్ధమవుతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఐ.నారాయణరావు, ప్రధాన కార్యదర్శి అలికాన రాజేశ్వరి, యుగంధర్, నాగసాయి, జి.తిరుపతిరావు, రవిశంకర్, కిల్లారి నారాయణరావు, పి.జయమ్మతోపాటు పలు ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ జాతర

విశాలాంధ్ర-పలాస : పలాస-కాశీబుగ్గ మున్సిపాల్టీ 23వ వార్డు ఎల్లమ్మ వీధిలో వెలిసియున్న నిస్సంతువులకు సంతతి ప్రసాదించే సంతాన లక్ష్మిగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా కొలిచే జామి ఎల్లమ్మ జాతర బుధవారం ఘనంగా జరిగింది. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ యాత్రకు పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలతో పాటుగా పలాస, మందస, వజ్రపుకొత్తూరు, మెళియాపుట్టి, పాతపట్నం, టెక్కలి, నందిగాం మండలాలు మరియు ఒడిశా గజపతి జిల్లాల నుండి భక్తులు వేకువ జామున వచ్చి ఎల్లమ్మ తల్లిని దర్శించుకునేందుకు బారులు తీరారు. అన్ని రోగాలు నయం చేసే ధన్వంతరిగాను, సంతతి ప్రసాదించే సంతాన లక్ష్మిగా ఎల్లమ్మ దేవతను భక్తులు కొలుస్తారు. తర్లా జమీందారు అనువంశిక పాలనలో జరిగే ఈ ఉత్సవం రాజు వంశీయులే మొదటి పూజలు నిర్వహించి జాతరను ప్రారంభించారు. కొల్లకోట వంశీయుల అర్చకత్వంలో ఉన్న ఎల్లమ్మ జాతర ప్రతీ ఏడాది ఘనంగా నిర్వహిస్తారు. అనంతరం భక్తులు ఎల్లమ్మ దేవతను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాతర ఉత్సవ కమిటీ, ఎన్‌సిసి విద్యార్థులు, పోలీస్‌లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వేలాది మంది ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు.

భక్తులకు సేవలందించిన స్వచ్ఛంద సేవా సంఘాలు : పలాస-కాశీబుగ్గ మున్సిపాల్టీలో బుధవారం జరిగిన జామి ఎల్లమ్మ యాత్రకు వచ్చే భక్తులకు మున్సిపాల్టీలోని పలు సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు తమ సేవలను అందించారు. పలాస కాష్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలాస ఆర్టీసి డిపో వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలాస కాశీబుగ్గ ప్రెస్‌క్లబ్ (ఎలక్ట్రానిక్ మీడియా) ఆధ్వర్యంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు పులిహోరా పంపిణీ చేశారు. ఎండవేడిమి పెద్దగా లేనప్పటికీ భక్తులు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, లయన్స్‌క్లబ్ సంస్థలు పలు ప్రాంతాల్లో మజ్జిగలు, మంచినీటి ప్యాకెట్లు, కర్బూజ వంటివి భక్తులకు అందించారు. పలాస శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తుల పాదరక్షలు భద్రపరిచేందుకు ఉచితంగా భద్రపరిచే కౌంటర్‌లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరం, సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షులు మల్లా శరత్, తాళాసు శ్రీను, తాళాసు సూర్యప్రకాష్‌లు సేవలు అందించారు. సుమారు 15వేల మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. కాశీబుగ్గ సి.ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

నిర్వాహకుల నిలువు దోపిడి: సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక దర్శనం అంటూ రూ.100, సాధారణ దర్శనం పేరుతో రూ.20 రూపాయిలు వసూలుచేసి భక్తులకు ఎల్లమ్మ దేవతను దర్శించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రతీఏటా శివరాత్రి తరువాత 11 రోజులకు వచ్చే జాతరకు ముందు మాత్రమే గుడి తలుపులు తెరచి కేవలం రంగులు అద్ది దేవాలయాన్ని సుందరంగా తయారు చేశారు. ఎండకు భక్తులు తలదాచుకునేందుకు షామియానాలు ఏర్పాటు చేశారు.

వజ్రపుకొత్తూరులో : మండలం అక్కుపల్లి జోడి చింత చెట్లు, బైపల్లి గ్రామ సమీపంలోని ఎల్లమ్మ గుడుల వద్ద బుధవారం మడ్డు వంశీయులు జాతర ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో సుమారు 3వేల మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మెట్టూరు, గునుపల్లి, గడూరు, బైపల్లి, బాతుపురం, డోకులపాడు తదితర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే డొంక వంశీయులు కూడా ఎల్లమ్మ జాతరను నిర్వహించారు.

మార్చి 17 నుంచి 19 వరకు మెడీకాల్ ఎక్స్‌పో

విశాలాంధ్ర-శ్రీకాకుళం : మెడ్ ఎక్స్పర్ట్ బిజినెస్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించే అతిపెద్ద బీ2బీ మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ అయిన మెడీకాల్ మార్చి 17 నుండి 19 వరకు హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరగనుందని మెడీకాల్ వ్యవస్థాపకులు ఎస్ మణివణ్ణన్ అన్నారు. ఈ మెడీకాల్ 32వ ఎడిషన్ సర్జికల్ కాటన్ నుండి అధునాతన ఇమేజింగ్ పరికరాలు, శస్త్రచికిత్సా ఉపకరణాల వరకు ఆసుపత్రిలోని అన్ని అవసరాలపై దృష్టి పెడుతుందన్నారు. మెడీకాల్ వారు షోస్టాపర్ అయిన ఒక ఇంటరాక్టివ్ బ్రెయిన్ స్టార్మ్ కూడా నిర్వహిస్తున్నారన్నారు. హెల్త్ కేర్ పరిశ్రమలో ఉపయోగించే కొత్త నైపుణ్యాలు, సాంకేతికతలపై ప్రత్యక్ష అనుభవాన్ని ప్రేరేపిస్తుందని, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు చెందిన చిన్న, మధ్యతరహా ఆసుపత్రుల యజమానులందరినీ కలవడానికి పరికరాల కంపెనీల వద్ద తగినంత సేల్ ఫోర్స్ అందించడానికి మెడీకాల్ అన్ని పరికరాల తయారీదారులని ఒకే చోటుకి చేరుస్తుందని చెప్పారు.

ఐతమ్ అధ్యాపకునకు డాక్టరేట్

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ధర్మాన లోకనాధంకు విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని ప్రధానం చేసిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు బుదవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జెన్టియుజె విజయనగరం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.వెంకట సుబ్బయ్య మార్గదర్శకత్వంలో 'ఫేబ్రికేషన్ కేరక్టరైజేషన్ అండ్ ఆప్టిమైజేషన్ ఆఫ్ అల్యూమినియమ్ లిమిస్టోన్ స్లూరీ పర్టిక్యులేట్ కాంపోజిట్స్' అనే అంశంపై చేసిన పరిశోధనకు ఎయు డాక్టర్ ధర్మాన లోకనాధంకు ఇంజినీరింగ్ విభాగంలో ఈ డిగ్రీని జారీ చేసిందని డైరెక్టర్ పేర్కొన్నారు. డాక్టర్ ధర్మాన డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ పొందడంపై డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావుతోపాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆరెన్డీ డాక్టర్ కె.బి. మధు సాహు, డీన్ ఆరెన్డీ డాక్టర్ డి.ఆజాద్, మెకానికల్ హెచ్డి డాక్టర్ డి.శ్రీరాములు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది హర్షం ప్రకటించారు.

నేటి నుంచి రట్టి డోలోత్సవాలు

ఆదాయం ఉన్నా.. అభివృద్ధి సున్నా..!

విశాలాంధ్ర-మందస : మందస మండలం రట్టి గ్రామంలో చారిత్రక దేవాలయంగా పేరొందిన వల్లభనారాయణస్వామి దేవాలయానికి పుష్కలంగా భూములు, ఆదాయం ఉన్నప్పటికీ అభివృద్ధి జాడ కనిపించడం లేదు, ఆలయం వద్ద ప్రతీ ఏడాది మార్చి నెలలో డోలోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది మార్చి 2నుంచి 7వ తేదీ వరకు డోలోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. లక్షలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి, తమ మొక్కులను తీర్చుకుంటారు. 5 రోజులపాటు నిర్వహించే డోలోత్సవాల్లో ఆదాయానికి హద్దే ఉండదని గ్రామస్తులు చెబుతున్నారు. లక్షలాది రూపాయలు భక్తుల నుంచి విరాళాలు వస్తున్నా, ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా, ఆదాయం ఎవరి జేబుల్లోకి వెళ్తుందని భక్తులు ప్రశ్నిస్తున్నారు. దశాబ్దాల కాలం నుంచి నిర్వహించే ఈ డోలోత్సవాల్లో ఆలయంలో భక్తులకు ఎటువంటి సౌకర్యాలను నేటికి ఏర్పాటు చేయకపోవడం విశేషం. ప్రతీ ఏడాది ఆలయానికి ఈ డోలోత్సవాలకు ముందు భక్తులే స్వయంగా రంగులు, సున్నాలకు అర్థిక సాయం చేస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ ఆలయానికి ఏడాది పొడువున భక్తులు కొంత మేర వస్తున్నా, ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడంతో భక్తుల నుంచి అనేక విమర్శలు వినబడుతున్నాయి. డోలోత్సవాల సమయంలో భక్తుల నుంచి వచ్చే ఆదాయ వనరులు ఎంతమేర వస్తున్నాయో బయట పెట్టకుండా గోప్యంగా ఉంచడం వెనుక ఆంతర్య మేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో ఏ దేవాలయంలో అయినా ఉత్సవాలు మరుసటి రోజున సంబంధిత అధికారులు దేవాలయ ఆదాయంపై పత్రికల్లో ప్రకటనలు ఇస్తారని, కనీసం అటువంటి సాంప్రదాయం లేకపోవడం వెనుక కారణాలేంటని ప్రశ్నిస్తున్నారు. ఈఆలయానికి జీడి, కొబ్బరి తోటలతోపాటు పల్లపు భూములు సుమారు 100 ఎకరాల వరకు ఉన్నాయని, ఈ భూములు ఉద్దాన ప్రాంతంతోపాటు మందస, పితాతొళి, బైరిసారంగ పురం, ఉమ్మాగిరి తదితర గ్రామాల పరిదిలో ఉండగా, ఈ భూములను కొంత మంది రైతులకు లీజుకు ఇచ్చినట్లు రైతుల దేవాదాయ శాఖ రికార్డుల్లో ఉన్నాయి. ఆలయ పూజారుల చేతుల్లో దేవుని భోగాల కోసం కేవలం 5 ఎకరాలు అప్పగించి, దేవాదాయ శాఖ చేతులు దులుపు కోవడం పట్ల అనేక ఆరోపణలు ఉన్నాయి. భూముల నుంచి వస్తున్న ఆదాయాలు, భక్తుల నుంచి వచ్చే ఆదాయం ఏమౌతుందనేది భక్తులకు ప్రతీ ఏడాది ప్రశ్నగానే మిగిలిపోతుంది. చారిత్రక నేపథ్యం కలిగిన ఈ ఆలయ ఆదాయం, వ్యయాలపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

వీఆర్వో తీరుతో గ్రామస్తుల అవస్థలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం పట్టుపురం పంచాయతీ వీఆర్వో సాయి కిరణ్ తీరుతో పంచాయతీ ప్రజల అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. ఈయన గత రెండు సంవత్సరాలుగా తనకు నచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని, అందరికి న్యాయం చేయాల్సిన వీఆర్వో కొంతమంది దగ్గర డబ్బులు తీసుకొని సర్వే నెంబర్లు తారుమారు చేసి వారికి న్యాయం చేస్తున్నారని గ్రామస్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వీఆర్వో విషయం అన్ని సాక్షాలతో జిల్లా కలెక్టర్‌కు, టెక్కలి సబ్ కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామన్నారు. మా సమస్యలు పరిష్కరించవల్సిన గ్రామ రెవెన్యూ అధికారి తప్పుత్రోవ పడితే మా సమస్యలు ఎవ్వరికి విన్నవించుకోవాలని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ విషయం పై ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని గ్రామస్థులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

సంక్షేమ పథకాలు వివరిస్తే చాలు మళ్ళీ ముఖ్యమంత్రి జగనే : ఎమ్మెల్సీ దువ్వాడ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వెళ్ళి గృహసారదులు వివరిస్తే చాలు వచ్చే ఎన్నికల్లో మళ్ళీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఆయన బుధవారం మండలంలోగల విశ్వనాధపురం సచివాలయం పరిధిలోగల సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు, గృహసారదులతో సమావేశం నిర్వహించారు. అందరం కలిసి పార్టీ విజయం కోసం ఇప్పటి నుంచి కష్టపడి పనిచేయాలని ఆయన కార్యకర్తలను, అభిమానులను సూచించారు. అలాగే గ్రామంలో పర్యటించి వృద్ధులతో, యువతతో జగన్‌మోహన్‌రెడ్డి పారిపాలనగూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాదాన మురళి, సచివాలయ కన్వీనర్ల ఇన్‌చార్జీ గద్దవలస నాగభూషణరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు దుక్క రోజారామక్రిష్ణ, నూక సత్యరాజు, దుంగ శిమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటింగ్ బూత్ పరిశీలన

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని ఎమ్మెల్సీ ఓటింగ్ బూత్‌ని ఎం.ఆర్.ఓ బమ్మిడి రమేష్ కుమార్ బృందం, ఎస్ఐ కూటికుప్పల కృష్ణప్రసాద్ పరిశీలించారు. కళాశాల హెడ్మాస్టర్ పాఠశాలలోని బిల్డింగ్స్‌ని ఎలక్షన్ డ్యూటీకి వచ్చే ఎలక్షన్ అధికారులకు ఏర్పాటు చేసిన వసతిగృహాన్ని చూపించారు. అనంతరం కృష్ణ ప్రసాద్ బందో బస్తు ఎక్కడెక్కడ అవసరం అనేది పరిశీలించారు.

ఆకట్టుకున్న తాళ్లపాక అన్నమయ్య జీవిత చరిత్ర హరికథ

విశాలాంధ్ర-కవిటీ : మండలంలోని బెజ్జిపుట్టుగ శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామివారి ఆలయంలో డోలోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి వేకువజాము నుండి ప్రత్యేక అలంకరణ చేపట్టి పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం గ్రామంలో స్వామివారికి పల్లకి సేవ చేపట్టారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కర్నూలుకు చెందిన శ్రీ సాయిరాం భాగవతార్ చే శ్రీ తాళ్లపాక అన్నమయ్య జీవిత చరిత్ర హరికథ అజంతం ప్రేక్షకులు ఎంతగానో ఆకట్టుకుంది.అలాగే గురువారం(నేడు) నుండి మంగళవారం వరకు ఆరు రోజులపాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించబడునని ఆలయ ధర్మకర్తలు పొందల కృష్ణారావు, పివిఎస్ రాంబాబు, పొందల విజయ్ కృష్ణ తెలిపారు.

పేదలకు ఆహార కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-పలాస : కాశీబుగ్గ కన్యకాపరమేశ్వరి వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో బుధవారం పేదలకు ఆహార కిట్లను సంఘ అధ్యక్షులు కోట్ని దుర్గాప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసమే కుల సంఘం ఉందని, ఎవరికి ఎటువంటి కష్టమొచ్చినా అండగా ఉంటానని అన్నారు. సంఘ సభ్యులు ఇంటింటికి వెళ్లి అర్హులెవరో.. అనర్హులెవరో గుర్తించి అర్హులైన పేద వైశ్యులు ఎవరైనా ఉంటే వారికి కూడా ఆహార కిట్లు అందజేస్తామని అన్నారు. అలాగే వూన వెంకటరమణ కుమార్తె వివాహ ఖర్చుల కోసం సంఘం నుంచి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కోట్ని విజయ్‌లు ఉన్నారు.

ఆర్గానిక్ బెల్లం తయారీకి రుణాలు : ఏపిఎం కూర్మారావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: మహిళా స్వయం శక్తి సంఘాలలో పంచ సూత్రాలు పాటిస్తూ, గతంలో తీసుకున్న రుణాలను సక్రమముగా చెల్లించిన చెరుకు రైతులను గుర్తించి, వారితో ఆర్గానిక్ పద్ధతిలో బెల్లం తయారీ చేయించి మార్కెట్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. బుధవారం మండల పరిధిలో గల నిమ్మతొర్లోడ ,కొరసాం పంచాయితీ చేపనపేట లోగల బెల్లం తయారీ కేంద్రాలను జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ అధికారులు పరిశీలించారు. ఆసక్తి ఉన్న చెరకు మహిళా రైతులతో మాట్లాడి ఎరువులు, కలుపు, క్రిమిసంహారక మందులు వాడకుండా పురాతన పద్ధతిలో రైతులు ఆవు పేడ, గోమూత్రం, వర్మికంపోస్ట్, జీవామృతం తయారు చేసుకొని తద్వారా పండించిన చెరుకుతో నాణ్యమైన బెల్లం తయారీలో మిరియాల పొడి, సొంటి, మునగ, తదితర పోషక విలువలను జోడించి మార్కెట్ చేయడానికి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈయూనిట్ల స్థాపనకు గ్రూపు సభ్యుల ఆమోదంతో పాటు బ్యాంకు విల్లింగ్ ఉన్నవారికి అదనపు మిషనరీ కొనుగోలు కోసం అవసరమైన రుణసౌకర్యం కల్పిస్తూ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు శ్రీకారం చుడుతున్నట్లు జిల్లా జీవనోపాదుల డి.పి.ఎం. నాగలక్ష్మి, శ్రీనిధి బ్యాంకు ఏ.జీ.ఎం. సత్యనారాయణ, ఈశ్వరరావు, శ్రీనివాస్ బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు నక్క సుజాత, నక్క లీలారాణి, సిరిపురం కళావతి, గులివెందల ప్రభావతి, గ్రామ సంఘం అధ్యక్షురాలు బోనెల రోజా, వి.వో.ఏ. శారద, క్లస్టర్ కోఆర్డినేటర్లు చంద్రావు రమణతో పాటు ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలికా విద్యకు కోరమండల వారి ప్రోత్సాహం

విశాలాంధ్ర-ఆమదాలవలస : మహిళా అక్షరాస్యత తక్కువగా ఉన్న జిల్లాలలో బాలిక విద్యను ప్రోత్సహించే ఉద్దేశంతో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు ఆమదాలవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన బాలికలు హస్మితకు రూ.5వేలు, ద్వితీయ స్థానం రాజ్యలక్ష్మి కు రూ.3500లు, మెరిట్ స్కాలర్షిప్ తోపాటు సర్టిఫికెట్‌ను అందించినట్లు మండల విద్యా సంక్షేమశాఖ అధికారి, ఏపిఎం పైడి కూర్మారావు తెలిపారు. మెరిట్ స్కాలర్షిప్ పొందిన బాలికలు హస్మిత రాజ్యలక్ష్మి లకు ప్రధానోపాధ్యాయులు దుప్పల రామారావుతో పాటు హిందీ పండిట్ ఈశ్వరరావు తదితర ఉపాధ్యాయులు అభినందించారు. తోటి విద్యార్థులు వారిని ప్రశంసలతో ముంచెత్తారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడకు మద్దతుగా తెదేపా ప్రచారం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవి రావును గెలిపించాలంటూ సంతబొమ్మాళి మండలం టీడీపీ నాయకులు బుధవారం సంతబొమ్మాళి పంచాయతీ లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోగల ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కింజరాపు యువదళం పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా సామూహిక ఉపనయనాలు

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ శ్రీ చక్ర పెరుమాళ్ల స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం శాస్త్రోక్తంగా సామూహిక ఉపనయనాలు అర్చకులు రాజేష్ స్వామి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నలుగురు చిన్నారులకు సామూహిక ఉపనయనాలు చేశారు.ముందుగా గణపతి పూజా కార్యక్రమాలు నిర్వహించి,హెూమాలు జరిపారు.వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా ఉపనయనాలు గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పొందల కృష్ణారావు, వెంకట శ్రీ రాంబాబు, పొందల విజయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోటా పోటీగా ఎమ్మెల్సీ ప్రచారాలు



విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పట్టబద్రుల ఓట్ల కోసం ప్రధాన రాజకీయ పార్టీ ప్రతినిధులు ఓటర్లను ఆకట్టుకునే పనిలో నిమగ్నమైయ్యారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీలు బలపర్చిన అభ్యర్థుల కోసం ఓట్లను అభ్యర్ధిస్తున్నారు. సోమవారం మండలంలో జెడ్పీ ఛైయిర్‌పర్సన్ పిరియా విజయ ఆధ్వర్యంలో వై.సి.పి శ్రేణులు, మాజీ ఎమ్పీపి దక్కత డిల్లీరావు తదితరుల ఆధ్వర్యంలో తెలుగుదేశం కేడర్ పోటా పోటీగా ప్రచారాన్ని చేపట్టింది. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సే ఓట్లను ప్రతిష్టాత్మకంగా భావించిన నేపథ్యంలో ఆ పార్టీ నాయకులు మండలంలో ఈదుపురం, మండపల్లి పంచాయతీలలో సోమవారం ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించాలని యువతకు విజ్ఞప్తి చేసారు. ఎమ్పీటీసి కాళ్ళ గోపి, మాజీ ఎమ్పీపి దక్కత ఢిల్లీరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సాడి సహదేవ్, కామేశ్వరరావు, ప్రసాద్, ఎల్.పద్మనాభం, బి.యువరాజు, ఈశ్వరరావు, ఎంపీటీసీ,ఎస్. ఢిల్లీ, ఖెత్రొబాసి బెహెరా, కె.కృష్ణ, కె.నరేంద్ర, యు.భాస్కర్, శంకర్ తదితరులు ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులు వివరిస్తూ మార్పుకు అవసరమైన అంశాలు తెలిపి ఓట్లను అభ్యర్థించారు. వై.సి.పి నిర్దేశించిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం జెడ్పీ ఛైయిర్‌పర్సన్ పిరియ విజయ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి బూర్జపాడు పంచాయతి పరిధిలో పట్టబద్రుల ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. పట్టబద్రుల ఓటు హక్కు కలిగిన ప్రతి గడపకు వెళ్లి సుధాకర్‌కు 1వ ప్రాధాన్యత ఓటు వేసి, అత్యధిక మెజారిటితో గెలిపించాలని అభ్యర్థించారు. ఆమెతో పాటు ఈ కార్యక్రమంలో ఎమ్పీపి బోర పుష్ప, జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎమ్పీపీలు దువ్వు వివేకానంద, దున్న గురుమూర్తి, సీడాప్ ఛైర్మన్ సాడి శ్యాం ప్రసాద్, రెడ్డిక కార్పోరేషన్ ఛైర్మన్ దుక్క లోకేశ్వరరావు, బుడ్డ కళ్యాణ్, కారింగి మోహన్‌రావు, ఆశి పురుషోత్తం, దక్కత నూకయ్య, రాంపత్ని చిట్టిబాబు, పలువురు సర్పంచ్‌లు పార్టీ కేడర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ

విశాలాంధ్ర-సోంపేట : మండలం సిరిమామిడి పంచాయతీలో ఎంఎల్‌సి గ్రాడ్యు యేషన్ ఎన్నికల ప్రచారంలో సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతోపాటు ఎంపీటీసీ ప్రతినిధి కూర్మారావు, సర్పంచ్ ప్రతినిధి కామేశ్వరరావు, సుంకిడి సర్పంచ్ శిలగాన భాస్కరరావు, బిఆర్‌సి పురం సర్పంచ్ బుద్దాన శ్రీకృష్ణ, సింహాచలం, కామేశ్వరరావు, ఈశ్వరరావు మాస్టర్, బారువ సర్పంచ్ ఎర్ర రజిని, వైస్ ఎంపీపీ గుర్రాల శ్రీను, ఎంపీటీసీ ప్రతినిధి చంద్రశేఖర్, రవి పాణిగ్రాహి, ఆనంద్ పాణిగ్రాహి, వార్డు మెంబర్లు, గ్రాడ్యుయేట్ సభ్యులు, సీనియర్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లు గృహసారదులతో పింఛన్లు అందజేయాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేటప్పుడు వాలంటీర్లు గృహసారదులతో కలిసి అందజేయాలని మండల విప్ బొడ్డు అప్పన్న అన్నారు. ఆయన బుధవారం మండలం చీపుర్లపాడు పంచాయతీలో వలంటీరు, గృహసారధి, సచివాలయ కన్వీనర్‌తో కలిసి వృద్ధురాలకు పింఛను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు, గృహసారదులు, సచివాలయ కన్వీనర్లు అందరు కలిసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించాలని, నాడు ప్రభుత్వ పాఠశాలలు ఎలా ఉన్నాయి, నేడు ఎలా ఉన్నాయన్నది ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యమంగా పింఛన్ ప్రతీ నెల అందించే విషయంతో అప్పటి టీడీపీ ప్రభుత్వం, ఇప్పటి వైసీపీ ప్రభుత్వం తేడా ప్రజలకు గుర్తు చేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో వలంటీరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జలాధివాసం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పట్టణంలో పాత బజారు వీధిలో కలకత్తా కాళీ నమూనాతో నిర్మితమై పునఃప్రతిష్ఠ నిర్వహించబడుతున్న దక్షిణ కాళీ ఆలయం వద్ద శాస్త్రోకంగా జరుగుతున్న కార్యక్రమాల్లో అధికసంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు. సోమవారం ఉదయం పవిత్ర బాహుదా నదీ జలాలను ఏకరూప దుస్తులు ధరించిన మహిళలు కలశాలతో వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలతో తీసుకువచ్చారు. ఆలయ ప్రాంగణం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్థలంలో ఆలయ శిఖర ధ్వజాలు, అమ్మవారి విగ్రహాలను ఉంచి జలాధివాసాన్ని అత్యంత ఘనంగా భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు బాహుదా జలాలు తీసుకువస్తుండగా పట్టణానికి కొత్త శోభ కళ్లి పండుగ వాతావరణం నెలకొంది.

ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెరుగుతుంది

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : రోణంకి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో రెండు టన్నుల ఘనజీవామృతాన్ని తయారు చేయించారు. ప్రకృతి సేద్య విధానంలో ఎరువుల తయారీకి ఏవిధమైన ఖర్చులు రైతులకు ఉండవని అలాగే ఈ ఘన జీవామృతాన్ని పంటలకు ఉపయోగించడం వలన పంటలు ఎదుగుదలకు అవసరమైన ముఖ్యమైన పోషకాలు అన్నీ కూడా నేలలో బాగా అభివృద్ధి చెందుతాయని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు తెలియజేశారు. ప్రకృతి సాగులో రైతులకు పంటలకు అయ్యే పెట్టుబడి ఏమీ ఉండదని అదేవిధంగా దిగుబడులు చాలా ఎక్కువగా వస్తాయన్నారు. ఈ విధంగా ప్రకృతి సాగులో ఎరువులు తయారీకి కేవలం రైతు వద్ద ఒక్క దేశి వాలి ఆవు ఉంటే, ఆవు మల మూత్ర విసర్జితాలను ఎరువులుగా మార్చి నేలకు అందించడం ద్వారా నేలలో పంటలకు అవసరమైన కోటానుకోట్ల సూక్ష్మజీవులు వృద్ధి చెంది నేల చాలా సారవంతంగా మారి తద్వారా పంట దిగుబడులు పెరుగుతాయన్నారు. అందువలన రైతులందరూ ప్రకృతి సాగులో పంటలను పండించాలని రైతులకు వివరించారు. వీరితోపాటు కల్పన, ఈశ్వర్ ఉన్నారు.

సెంటెన్స్ కాన్వెంట్ స్కూల్లో యల్కేజీ విద్యార్థులచే పింక్ డే సెలబ్రేషన్స్

విశాలాంధ్ర-పాతపట్నం : పాతపట్నం మండల కేంద్రంలో ఉన్న సెంటెన్స్ కాన్వెంట్ స్కూల్‌లో బుధవారం ఎల్‌కెజీ విద్యార్థులకు పింక్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ క్రిష్టిజాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ విద్యా విధానాన్ని అనుసరించి చిన్న పిల్లలకు సహజంగా గుర్తు పెట్టుకునే విధంగా రంగురంగులతో వాళ్ల డ్రస్సుల నుండి వారు తీసుకు వస్తున్న స్కూల్ బ్యాగ్ ల వరకు అన్ని ఓకే రంగులో ఉండే విధంగా ఇలాంటి సెలబ్రేషన్స్ నిర్వహిస్తూ ఉంటే చిన్నపిల్లలకు రంగులు జ్ఞాపకం ఉండే విధంగా ఉంటాయన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌కెజీ నాలుగు సెక్షన్ల టీచర్లు, సునీత, ఉష, స్వాతి, నిరుపమా పండ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వేపాడను గెలిపించండి

టీడీపి రాష్ట్ర కార్యదర్శి సాగర్

విశాలాంధ్ర-కొత్తూరు : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా టీడీపీ బలపరుస్తున్న వేపాడా చిరంజీవిను గెలిపించాలని కోరుతూ తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ బుధవారం మండల కేంద్రం కొత్తూరులో వివిధ కళాశాలల ప్రాంగణాల్లో, కర్లేమ్మ గ్రామంలో ప్రచారం సాగించారు. ఓటారులైన పట్టభద్రులను కలిసి వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులకు చేసింది ఏమి లేదని, ఉద్యోగాల బర్తి లేదు, ఇస్తామన్న జాబ్ కేలెండర్ లేదు అని వివరిస్తూ టీడీపీ బలపరిచిన వేపాడకు ఈ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని టీడీపి రాష్ట్ర కార్యదర్శి సాగర్ పట్టా భద్రులను కోరారు. ఈ ప్రచారంలో కర్లేమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ నాయుడు టీడీపి యూనిట్ ఇంఛార్జిలు. నెల్లి అచ్చుతరావు, రాజారావు చోడవరపు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

విస్తారంగా మొక్కజొన్న సాగు

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలో విస్తారంగా మొక్కజొన్న పంటను రైతులు సాగు చేస్తున్నారు. కొమనాపల్లి, శ్రీముఖలింగం, అచ్చుతాపురం, నగిరికటకం, మెట్టపేట, కరకవలస, కత్తిరిపేట తదితర ప్రాంతాల్లో విస్తారంగా మొక్కజొన్న పంటను రైతులు వేశారు. రబీలో అపరాల కంటే మొక్కజొన్నకు నేల, నీరు అనుకూలంగా ఉండటంతో పాటు ఈ పంటను సాగు చేయడం వల్ల అధిక దిగుబడులు రావడంతో రైతులు మక్కువ చూపిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

వేపాడ చిరంజీవిని గెలిపించాలి

విశాలాంధ్ర-టెక్కలి : ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి డా. వేపాడ చిరంజీవి ని గెలిపించాలని టెక్కలి మండలం కె.కొత్తూరు పంచాయతీ లో టెక్కలి టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, కోళ్ల కామేష్, మక్కా శంకర్ రెడ్డి, గుంట్రోతు గణేష్, రాజు, సూర్యనారాయణ, బాబ్జి సాయి, సంపతీ రావు భాస్కర్ రావు, అన్నెపు వాసు, వాకాడ రామారావు, బొల్ల యోగి, వట్టికుల్లా ఢిల్లేశ్వర రావు, బొడ్డేపల్లి షణ్ముఖ రావు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మేఘవరం పంచాయతీలో ఉన్న బంజీరు తోట (భవానినగర్) మర్రిపాడు పంచాయతీ చినమర్రిపాడు గ్రామాల్లో, గత మూడు రోజులు జరిగిన ఎల్లమ్మ జాతర ఉత్సవాలు బుధవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు ఆయా ఆలయాలకు వెళ్లి దర్శనం చేసుకుని తమ మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటిసి పాల వసంత రెడ్డి మర్రిపాడు ఎల్లమ్మ జాతర ఉత్సవాలను తిలకించి, దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

కవిటీలో : మండల కేంద్రం కవిటిలో జామి ఎల్లమ్మ జాతర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు.బుధవారం జామి ఎల్లమ్మ జాతర సందర్భంగా ఉదయం నుంచే భక్తులు మొక్కులను తీర్చుకోవటానికి గుడి దగ్గరకు చేరుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ జాతరకు గ్రామం నుంచే కాక చుట్టుపక్కల గ్రామస్తులు పక్క రాష్ట్రం ఒరిస్సా నుంచి భక్తులు ఎల్లమ్మ ను దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు.భక్తులకు కమిటీ సభ్యులు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు.